

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పిల్లలను ఓదార్చుతున్న కేటీఆర్

ఎమ్మెల్యే సత్యం కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

మచ్చబొల్లారం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబాన్ని అల్వాల్ సర్కిల్ పంచశీలకాలనీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పరామర్శించారు. ఎమ్మెల్యేకు ఆయన పిల్లలకు ధైర్యం చెప్పారు. ఇటీవల ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. చిన్న వయసులో కుటుంబానికి తీరని లోటు జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. కేటీఆర్ వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివేకానంద్, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, అల్వాల్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



గోల్కొండకోటలో విదేశీ మీడియా ప్రతినిధులతో మంత్రి కొండా సురేఖ

నగరానికి విదేశీ మీడియా ప్రతినిధుల రాక

● పర్యాటక కేంద్రాల సందర్శన

హైదరాబాద్/మాదాపూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పలు ప్రఖ్యాత పర్యాటక కేంద్రాలను సందర్శించేందుకు హైదరాబాద్‌కు చేరుకున్న విదేశీ మీడియా ప్రతినిధులకు శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సమాచార-పౌరసంబంధాల శాఖ, ప్రొటోకాల్ విభాగం అధికారులు ఘన స్వాగతం పలికారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన విదేశీదౌత్యవ్యవహారాల విభాగం అధికారుల పర్యవేక్షణలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ప్రఖ్యాత పర్యాటక కేంద్రాలను విదేశీ మీడియా ప్రతినిధులు సందర్శించనున్నారు. నాలుగు రోజుల తెలంగాణ పర్యటనలో భాగంగా బుధవారం గోల్కొండ కోటను సందర్శించారు. ఆషాఢ బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు గోల్కొండ కోట జగదాంబిక ఆలయానికి వెళ్లిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విదేశీ మీడియా ప్రతినిధులకు స్వాగతం పలికారు. గోల్కొండ కోట చరిత్ర, కులీకుతుబ్‌షాల పాలన, అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతియేటా ఆషాఢమాసంలో నిర్వహించే బోనాల వేడుకల ప్రాశస్త్యాన్ని వారికి వివరించారు. అనంతరం విదేశీ మీడియా ప్రతినిధుల బృందం శిల్పారామంను సందర్శించింది. అక్కడ తెలంగాణ హస్త కళాకారుల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా రితిక, తనిష్కలు ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన ఆకట్టుకుంది.

ఇంగ్లిష్ ఛానెల్‌ను ఈదిన తొలి తెలుగు మహిళ

● గంధం క్వీణి విక్టోరియా రికార్డు



గంధం క్వీణి విక్టోరియా(సర్కిల్‌లో)

బర్కత్‌పుర, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గంధం క్వీణి విక్టోరియా ప్రపంచమంతా స్విమ్ ఎవరెస్ట్‌గా పిలుచుకునే ఇంగ్లిష్ ఛానెల్‌ను 44 ఏళ్ల వయస్సులో ఈదిన తొలి తెలుగు మహిళగా రికార్డు నెలకొల్పారు. ఈ నెల 24న బ్రిటీష్ కాలమానం ప్రకారం రాత్రి 10 గంటల 46 నిమిషాలకు ఇంగ్లాండ్‌లోని డోవర్ కోస్ట్ నుంచి రిలే స్విమ్మింగ్ ప్రారంభించి 25న సాయంత్రం 4 గంటల 16 నిమిషాలకు ఫ్రాన్స్ దేశంలోని ఫ్రెంచి కోస్ట్‌కు చేరుకుంది. ఇంగ్లండ్, ఫ్రాన్స్ దేశాల మధ్య ఉన్న ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రాన్ని ఇంగ్లిష్ ఛానెల్‌గా పిలుస్తారు. ఈ రెండు దేశాల మధ్య దూరం 36 కిలోమీటర్లు. రాత్రి వేళల్లో అలల తాకిడి అధికంగా ఉండడం వల్ల 71 కిలోమీటర్ల మేర క్రాస్ స్విమ్మింగ్ చేసి 16 గంటల 50 నిమిషాలలో ఇంగ్లిష్ ఛానెల్‌ను ఒక వైపు ఈదడం జరిగిందని గంధం క్వీణి విక్టోరియా తెలిపారు. 8 మంది బృందంతో కలిసి ఇంగ్లండ్‌కు వెళ్లానని చెప్పారు. బ్లూడాల్ఫింగ్ స్విమ్మింగ్ క్లబ్‌లో కోచ్‌లు దినేష్ రాజోరియా, రాధికమండవ వద్ద శిక్షణ పొందిన ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన విక్టోరియా బర్కత్‌పురలో ఉంటున్నారు. తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.చంద్రశేఖర్‌రెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు సతీష్ మట్ట బుధవారం విక్టోరియాను అభినందించారు.

కేడర్ ప్రాసిక్యూటర్ల ప్రమోషన్లపై అసత్య ప్రచారం

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కేడర్ ప్రాసిక్యూటర్ల ప్రమోషన్‌లతో న్యాయవాదులకు అన్యాయం జరుగుతోందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్(కేడర్) అసోసియేషన్ ఖండించింది. రాష్ట్రంలోని 220 సెషన్ కోర్టుల్లో న్యాయవాదుల నుంచి టెన్యూర్ పీపీలుగా ఎన్నుకోబడిన 108 మంది వివిధ కోర్టుల్లో పనిచేస్తుండగా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా ఉద్యోగం పొంది ప్రమోషన్‌ల ద్వారా సెషన్ కోర్టుల్లో పీపీలుగా పనిచేస్తున్న వారు 42 మంది ఉన్నారని, కొంతమంది పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేడర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శైలజ, జనరల్ సెక్రటరీ కె.నరేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ అయిన ఏపీపీ పోస్టుల్లో యువ న్యాయవాదులకు అవకాశాలు వస్తాయని వారు తెలిపారు.

9న అయోధ్య, కాశీ సహా ఐదు పుణ్యక్షేత్రాలకు రైలు

హైదరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల నుంచి అయోధ్య, కాశీ సహా ఐదు పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు ఐఆర్‌సీటీసీ తొమ్మిది రోజుల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. జూలై 9న సికింద్రాబాద్ స్టేషన్ నుంచి భారత్‌గౌరవ్ టూరిస్ట్ అయోధ్య-కాశీ పుణ్యక్షేత్ర యాత్ర రైలు బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. గయ, వారణాసి, సారనాథ్, అయోధ్య, ప్రయాగరాజ్‌లను సందర్శించే పర్యాటకుల కోసం ప్రత్యేక ప్యాకేజీ రూపొందించినట్లు వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9281495843, 9281495845లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ ప్రతినిధులు తెలిపారు.

ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి

● ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్

● రెండు కార్లు, 280 కిలోల సరుకు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న గంజాయి

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ముగ్గురు సభ్యులను ఎల్బీనగర్ ఎస్ఓటీ, చౌటుప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర షోలాపూర్ బ్రహ్మపురి గ్రామానికి చెందిన బోంస్లే ఆబా మచ్చీంద్ర అలియాస్ అబా (29), షోలాపూర్ సౌత్‌కు చెందిన అవినాష్ శివాజీ రాథోడ్(19), షోలాపూర్ సౌత్ పాషానగర్‌కు చెందిన సిద్దరామేశ్వర్ పూజారి అలియాస్ సిద్ధూ(27) స్నేహితులు. 10వ తరగతి వరకు చదువుకుని డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వీరికి షోలాపూర్‌కు చెందిన గంజాయి విక్రేత అజయ్ రాథోడ్‌తో పరిచయం ఏర్పడింది. అజయ్ డబ్బు, వాహనాలు సమకూర్చితే ఈ ముగ్గురు ఒడిశా అలూరి కోటకు చెందిన తేజ నుంచి గంజాయి కొనుగోలు చేసి షోలాపూర్‌కు తీసుకొచ్చి అధిక ధరకు విక్రయిస్తున్నారు. గంజాయి కొనుగోలు చేసేందుకు అజయ్ రాథోడ్ డబ్బులు, కార్లు (స్విఫ్ట్ డిజైర్, ఇన్నోవా) సమకూర్చాడు. రెండు కార్లలో ఒడిశా వెళ్లిన ముగ్గురు నిందితులు 280 కిలోల గంజాయిని తీసుకొని విజయవాడ, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా షోలాపూర్ వెళ్తున్నారు. వీరి దందాపై పక్కా సమాచారమందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ, చౌటుప్పల్ పోలీసులు పంతంగి టోల్‌గేట్ వద్ద కార్లను తనిఖీ చేశారు. రెండు కార్లు, 280 కిలోల గంజాయి, మూడు మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ఈ రోడ్డుపై వాహనాలు వెళ్లేదెలా..?

● ఇరుకు రోడ్డుపై చెత్తా చెదారం, వాహనాల పార్కింగ్

● కేఎల్ఎన్ పార్కు రోడ్డులో వాహనదారుల ఇక్కట్లు



రోడ్డుపై వాహనాల పార్కింగ్

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ కేఎల్ఎన్ పార్కు, సనత్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి మధ్యలో ఉన్న రోడ్డు సనత్‌నగర్ బీకేగూడ, ఇతర ప్రాంతాల వారిని ఈఎస్ఐ ప్రధాన రహదారిని కలుపుతుంది. సనత్‌నగర్, బల్కంపేట, తదితర ప్రాంతాల నుంచి రోడ్డుకు వచ్చే వారికి ఈ రోడ్డే ప్రధానం. ఓ వైపు పార్కు, మరో వైపు ఈఎస్ఐ ఆస్పత్రి ఉండడంతో ఈ రోడ్డు మొదటి నుంచి ఇరుకు రోడ్డుగా ఉన్నప్పటికీ ప్రధాన రోడ్డుగా ఉంది. సనత్‌నగర్ బీకేగూడ ప్రజలకు ఎర్రగడ్డ మెట్రో స్టేషన్‌తో పోల్చితే ఈ రూటులో వస్తే ఈఎస్ఐ మెట్రోస్టేషన్ దగ్గరవుతుంది. ఈ కారణాలతో వాహనదారులు ఈ రోడ్డుపై ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్డుకు ఇరువైపులా చెత్త వేయడం, వాహనాలు పార్కింగ్ చేయడంతో రోడ్డు ఇరుకుగా మారుతోంది. ఈ రోడ్డుపై భారీ వాహనం వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి నివాస ప్రాంతాలు లేవు. ఈఎస్ఐ ఆస్పత్రికి వచ్చే వారు, కేఎల్ఎన్ పార్కుకు వచ్చే కొందరు ఈ రోడ్డుపై వాహనాలు నిలుపుతున్నారు. అంతేకాకుండా సమీప బస్తీల నుంచి కొందరు చెత్త తెచ్చి ఇక్కడ పారబోస్తున్నారు. దాంతో రోడ్డు దుర్వాసనతో నిండిపోవడంతోపాటు వీధి కుక్కలు చేరుతున్నాయి. రాత్రి సమయంలో ఈ దారి గుండా వెళ్తున్న వాహనదారులను కుక్కలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

- ఈ రోడ్డు సనత్‌నగర్‌లోని ఐఆర్‌టీసీ కాలనీ, తులసీనగర్, రవీంద్రనగర్, ఉదయ్‌నగర్, బీకేగూడ, బల్కంపేటలోని పలు కాలనీలకు ఎర్రగడ్డ ప్రధాన రోడ్డుకు అనుసంధానంగా ఉంది.
- పార్కును ఆనుకొని జీహెచ్ఎంసీ స్వచ్ఛ ఆటోలు పార్క్ చేస్తున్నారు. కొంతమంది పార్కుకు వచ్చే విజిటర్స్ కూడా ఇక్కడే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు.
- తొలగించిన రెండు గంటల్లో మళ్లీ చెత్త వేస్తున్నారు. దీంతో దుర్వాసన వ్యాపిస్తోంది.
- రోడ్లపై చెట్ల కొమ్మలు, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి.
- ఈఎస్ఐ డిపో నిర్మాణ వ్యర్థాలు కూడా ఇదే రోడ్డుపై పోస్తున్నారు. దీని కారణంగా వ్యాధులు వ్యాపించే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- సమీప కాలనీలను నుంచి కొందరు రాత్రి సమయంలో వచ్చి ఇక్కడ వ్యర్థాలను వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమ కాలనీలో స్వచ్ఛ ఆటోలు చెత్తను సేకరిస్తున్నాయని వారు తెలిపారు.

నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

● హామీలను తుంగలో తొక్కింది ● అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



సమావేశంలో జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, పృథ్వీరాజ్ యాదవ్, బక్క జడ్సన్, మహేందర్, మురళీమనోహర్

పంజాగుట్ట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిందని వక్తలు ఆరోపించారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జేఏసీ అధ్యక్షుడు జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జస్టిస్ బి.చంద్రకుమార్, ప్రొఫెసర్లు గాలి వినోద్ కుమార్, మురళీ మనోహర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, తెలంగాణ క్రాంతిదళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్‌యాదవ్, బక్క జడ్సన్, సాంబశివగౌడ్, విఠల్ తదితరులు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉన్న 2.50 లక్షల బ్యాక్‌లాగ్ పోస్టులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకుండా అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రూపు- 2,3 పోస్టుల పెంపు, గ్రూపు-1లో అర్హత 1:100కు పిలువాలని, గురుకుల విద్యాసంస్థలలో ఉన్న ఖాళీలు భర్తీ చేయాలని, జీవో 46 రద్దు చేయాలని, మెగా డీఎస్సీ నిర్వహించాలని, ఎన్నికల ముందు, మేనిఫెస్టోలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. డీఎస్సీ పరీక్షలను ఓఎంఆర్ విధానంలో ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబర్‌లో గాని నిర్వహించాలని సూచించారు. టీజీపీఎస్సీ చైర్మన్‌గా మహేందర్ రెడ్డికి కొనసాగే అర్హత లేదన్నారు. ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని, వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే వేలాదిమందితో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి వారి ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. రాహుల్ గాంధీ స్పందించక పోతే ఆయన ఫొటోలు పట్టుకుని తూ.. తూ.. ఛి.. ఛి కార్యక్రమాన్ని చేపడుతామని ప్రకటించారు. ఆయన సోదరి ప్రియాంక గాంధీ వయనాడ్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో ఎలా నెగ్గుతారో చూస్తామని వారు పేర్కొన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, నిరుద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ అడ్మిషన్లకు 44,806 మంది దూరం

సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు 24,922 మందే హాజరు

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లకు ఈ ఏడాది సుమారు 44,806 మంది అభ్యర్థులు దూరమయ్యారా అంటే.. అవుననే అంటున్నారు అధికారులు. ఈ ఏడాది పాలిసెట్‌కు మొత్తం 92,808మంది నమోదు చేసుకోగా, 82,809మంది పరీక్ష రాశారు. వీరిలో 69,728మంది ఉత్తీర్ణులు కాగా, మంగళవారంతో ముగిసిన ధ్రువపత్రాల పరిశీలనకు 24,922మందే హాజరు కావడం గమనార్హం. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు తీసుకొని ఇంజనీరింగ్ డిప్లమో కోర్సులు చదివితే త్వరితగతిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చని టెన్త్ పాసైన విద్యార్థులు భావిస్తారు. కొన్నేళ్లుగా గ్రామీణ ప్రాంతాలకు నుంచే ఎక్కువమంది మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే ఈ డిప్లమో కోర్సుల వైపు మొగ్గుచూపుతున్నారు. పాలిసెట్ పరీక్ష రాసినపుడు విద్యార్థుల్లో ఉండే ఉత్సాహం, కౌన్సెలింగ్ సమయంలో కనిపించడం లేదు. పాలిసెట్ రాయడం వలన కలిగే ప్రయోజనాలు, డిప్లొమో కోర్సులతో లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై సాంకేతిక విద్యాశాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో ప్రతియేటా సుమారు 90వేల నుంచి లక్షమంది వరకు విద్యార్థులు ఆసక్తితో దరఖాస్తులు సమర్పిస్తున్నారు. అయితే, పాలిసెట్ ఫలితాలు వెల్లడయ్యాక, ఉత్తీర్ణులైన విద్యార్థులను గుర్తించి కౌన్సెలింగ్‌కు రప్పించడం, అడ్మిషన్లు పొందేవరకు వారికి అవగాహన కల్పించడంపై అధికారులు శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సరైన సాంకేతిక సదుపాయాల్లేని కారణంగా పాలిసెట్ ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో మూడింట రెండొంతుల మంది కౌన్సెలింగ్‌కు దూరంగా ఉంటున్నారు. కౌన్సెలింగ్‌కు హాజరైన అభ్యర్థులు సైతం కాలేజీలు/కోర్సులకు ఆప్షన్లు ఇచ్చుకోవడం ఎలాగో తెలియక ఇబ్బంది పడుతున్నారు. వీరికి సాయమందించేందుకు ఏర్పాటు చేసిన కొన్ని హెల్ప్‌లైన్ సెంటర్లు సిబ్బంది కొరతతో హెల్ప్‌లెస్ సెంటర్లుగా మారాయి. దీంతో ప్రతియేటా పాలిటెక్నిక్‌లలో ఉన్న 29వేల సీట్లలో సుమారు 4వేల నుంచి 5వేల డిప్లొమో సీట్లు ఖాళీగానే ఉండిపోతున్నాయి. పాలిసెట్‌కు రిజిస్ట్రేషన్ సమయంలో సాంకేతిక విద్యాశాఖ అధికారులు చూపిస్తున్న చొరవను, కౌన్సెలింగ్ పూర్తయ్యేదాకా కొనసాగిస్తే బాగుండేదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం తొలివిడత కౌన్సెలింగ్ పూర్తయినందున, రెండోవిడత కౌన్సెలింగ్‌కైనా పాలిసెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎక్కువ మంది హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, హెల్ప్‌లైన్ సెంటర్లలో మరిన్ని సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.



యాదగిరిగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

యాదగిరిగౌడ్ కుటుంబానికి తలసాని పరామర్శ

బేగంపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): బేగంపేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడి కుటుంబాన్ని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పరామర్శించారు. బేగంపేటలోని శ్యాంలాల్ బిల్డింగ్ ప్రాంతానికి చెందిన యాదగిరిగౌడ్ ఈనెల 17న అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులు దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరై యాదగిరిగౌడ్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నేతలు టి.శ్రీహరి, నరేందర్, సత్యనారాయణ, శ్యాంసుందర్ ఉన్నారు.

మంత్రి సీతక్కపై నిరాధార ఆరోపణలు తగవు



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టీఎఫ్ అధ్యక్షుడు ఉషాకిరణ్

పంజాగుట్ట, జూన్ 26(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ తన అధికారిక ఫేస్ బుక్, ఇతర సామాజిక మాధ్యమాల్లో మంత్రి డి.అనసూయ(సీతక్క)పై నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని, వాటిని ఖండిస్తున్నామని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్(ఎన్‌టీఎఫ్) అధ్యక్షుడు ఉషాకిరణ్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకు రెచ్చిపోతున్న ఇసుక మాఫియా అంటూ సీతక్క ఫొటోలతో తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నారని, ఇది మానుకోవాలని సూచించారు. ఇసుక అక్రమ వ్యాపారంలో మంత్రికి, ఆమె సిబ్బందికి ఎలాంటి సంబంధం లేదని, ఆధారాలు ఉంటే బయటపెట్టి బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు శ్రీను, పాపారావు, నాగమణి, శ్రీను సురేష్, పాల్య నాయక్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంతో యువత జీవితాలు చిత్తు



మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో విద్యార్థులతో ఏసీపీ సామల వెంకటరెడ్డి

బోరబండ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల వినియోగం సరదాగా మొదలై వ్యసనంగా మారి యువత జీవితాలను చిత్తు చేస్తుందని ప్రభుత్వ పాఠశాల న్యాట్కో ప్రధానోపాధ్యాయురాలు గీత అన్నారు. బుధవారం పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తును చిత్తు చేద్దామంటు విద్యార్థులు ప్లకార్డులు చేతబూని సందేశాత్మక ఉపన్యాసలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీకుమారి, ప్రేమవాణి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ

యూసుఫ్‌గూడ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని యూసుఫ్‌గూడలోని మహాత్మా గాంధీ మెమోరియల్(ఎంజీఎం) ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం ఉదయం పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు బ్యానర్ పట్టుకుని ర్యాలీగా గణపతి కాంప్లెక్స్ శ్రీనగర్‌కాలనీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లకు వెళ్లి అధికారుల సంతకాలు సేకరించారు. ఈ క్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులను చూసిన బంజారాహిల్స్ ఏసీపీ సామల వెంకటరెడ్డి వారి వద్దకు వెళ్లి అభినందించి, సంతకం చేశారు. అదే విధంగా నటుడు వినోద్ బాల కూడా సంతకం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఎం నాయుడు, ప్రిన్సిపాల్ కిరణ్‌నాయుడు, కోచ్ ఇమ్రోజ్, ఉపాధ్యాయులు సబిత తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

● పర్యాటక సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డికి ఎంప్లాయీస్ యూనియన్ విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): పర్యాటక అభివృద్ధి సంస్థలో ఏళ్ల నుంచి పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని కోరుతూ సంస్థ నూతన మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.ప్రకాష్‌రెడ్డికి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విభాగాల్లో సుమారు 280 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారని యూనియన్ ప్రధాన కార్యదర్శి సబ్బురాజమౌళి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని యూనియన్ ప్రతినిధులు ఉడుత రమేష్, జ్యోతి, రాజ్యలక్ష్మిలు విజ్ఞప్తి చేశారు.

సైఫాబాద్ పీజీ కళాశాల అభివృద్ధికి రూ.95 లక్షలు



ఓయూ ఇన్‌చార్జి వీసీ దానకిషోర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్

ఖైరతాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సైఫాబాద్ పీజీ సైన్స్ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు రూ.95 లక్షలను ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసింది. ఇటీవల కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఓయూ తాత్కాలిక వీసీ దానకిశోర్‌కు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్‌నాయక్ పలు అభివృద్ధి పనులకు సంబంధించి వినతి పత్రం అందజేశారు. కళాశాలలో బొటానికల్ గార్డెన్, యువకుల హాస్టల్‌లో ఓపెన్ జిమ్, యువతుల హాస్టల్‌లో ల్యాండ్ స్కేపింగ్ పనుల కోసం రూ.95.15 లక్షలు విడుదల చేశారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంపై కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్‌తో పాటు సిబ్బంది, విద్యార్థులు ఓయూ వీసీ దానకిశోర్‌ను బుధవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు.

ఏపీ సీఎం ఎస్సీ వర్గీకరణ చేస్తే ఉద్యమిస్తాం

● మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

పంజాగుట్ట, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేస్తే ఉద్యమిస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. గతంలో ఆయన చేసిన ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టి వేసిందని గుర్తు చేశారు. బంజారాహిల్స్‌లోని మాలమహానాడు జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని, సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తానని అంటున్నారని దీనిని తాము ఖండిస్తున్నామని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటన, వ్యాఖ్యలకు నిరసనగా ఏపీలోని అన్ని జిల్లాలలో అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ నాయకుడు గోపూజు రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి అనంద్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్, గోకుల్ కళ్యాణ్, జెట్టి గిరి, భాను, ఓబులేష్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఫిలింనగర్ జ్ఞానీజైల్‌సింగ్‌నగర్‌లో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ వీధి దీపాల విభాగం ఇంజనీర్ యాదగిరికి వినతిపత్రం సమర్పిస్తున్న టీడీపీ సీనియర్ నాయకుడు మహ్మద్ సలీం

- బంజారాహిల్స్, జూన్ 26(ఆంధ్రజ్యోతి)

నిమ్స్‌లో పూర్తిస్థాయి చికిత్సలు : బీరప్ప

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో దుప్పట్ల కొరత కారణంగా గ్రామాల నుంచి వచ్చిన వారిని చేర్చుకోవడం లేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న కథనం అవాస్తమని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీరప్ప బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అత్యవసర సేవల విభాగం, ఔట్‌పేషెంట్ల విభాగంలో రోగులను చేర్చుకుంటూ పూర్తిస్థాయిలో చికిత్సలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అన్ని విభాగాల అడ్మిషన్ జాబితాను విడుదల చేశారు.



మొబైల్ స్నాచర్‌ను పట్టుకున్న ఆర్పీఎఫ్ రుద్రమ్మ శక్తి టీం కానిస్టేబుళ్లు

సెల్‌ఫోన్ స్నాచర్‌ను పట్టుకున్న ఆర్పీఎఫ్ రుద్రమ్మ శక్తి టీం కానిస్టేబుళ్లు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో తిరుగుతుండగా బేగంపేట్ ఆర్పీఎఫ్ రుద్రమ్మ శక్తి మహిళా కానిస్టేబుళ్లు, మాధూరి సింగ్, వందనా సింగ్, విజయ, లావణ్య, సుధలు సికింద్రాబాద్ జీఆర్పీ కానిస్టేబుళ్ల పట్టుకున్నారు. పూర్తిగా విచారించగా ప్రయాణికుల సెల్‌ఫోన్లను దొంగతనం చేస్తున్నాడని విచారణలో తెలిసింది. రూ.14,799 వేలు విలువ చేసే ఒప్పో సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని సికింద్రాబాద్ జీఆర్పీ నిందితుడితో పాటు సెల్‌ఫోన్‌ను అప్పగించారు.

సెల్‌ఫోన్ దొంగ పట్టివేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్‌లు దొంగతనం చేస్తున్న ఓ దొంగను సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ రుద్రమ్మ శక్తి టీం మహిళా కానిస్టేబుళ్ల పట్టుకున్నారు. బేగంపేట్ ఆర్పీఎఫ్ ఎస్సై నసీమా తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో తిరుగతుండగా సికింద్రాబాద్ డివిజన్ ఆర్పీఎఫ్ రుద్రమ్మ శక్తి టీం మహిళా కానిస్టేబుళ్లు మాధురీ సింగ్, వందనా సింగ్, విజయ, సుధ, లావణ్యలతో పాటు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి వద్ద రూ.25,999 వేలు విలువ చేసే సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు అప్పగించారు.

జేబు దొంగ పట్టివేత

సికింద్రాబాద్, రైల్వే స్టేషన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : రైల్వేస్టేషన్‌లో జేబు దొంగను ఆర్పీఎఫ్ నాగమ్మ శక్తి టీం మహిళా కానిస్టేబుళ్లు పట్టుకున్నారు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. బేగంపేట్ ఆర్పీఎఫ్ ఎస్సై నసీమా తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మంగళవారం మధ్యరాత్రి సమయంలో సికింద్రాబాద్ డివిజనల్ ఆర్పీఎఫ్ నాగమ్మ శక్తి టీం మహిళ కానిస్టేబుళ్ల శ్రీలేఖ, ప్రియాంక, నీలంమింజ్, రాధలతో పాటు సికింద్రాబాద్ జీఆర్పి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఓ వ్యక్తిని అనుమానస్పదస్థితిలో తిరుగుతుండగా పట్టుకున్నారు. పూర్తి స్థాయిలో విచారించగా జేబు దొంగని అని తెలిసింది. ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్ లు దొంగతనం చేస్తున్నాడని తెలిపారు. నిందితుడి నంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని సికింద్రాబాద్ జీఆర్పి పోలీసులకు అప్పగించారు.

పాలిటెక్నిక్ అడ్మిషన్లకు 44,806 మంది దూరం

- సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు 24,922 మందే హాజరు

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లకు ఈ ఏడాది సుమారు 44,806 మంది అభ్యర్థులు దూరమయ్యారా అంటే.. అవుననే అంటున్నారు అధికారులు. ఈ ఏడాది పాలిసెట్‌కు మొత్తం 92,808మంది నమోదు చేసుకోగా, 82,809 మంది పరీక్ష రాశారు. వీరిలో 69,728మంది ఉత్తీర్ణులు కాగా, మంగళవారంతో ముగిసిన ధ్రువపత్రాల పరిశీలనకు 24,922మందే హాజరు కావడం గమనార్హం. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు తీసుకొని ఇంజనీరింగ్ డిప్లమో కోర్సులు చదివితే త్వరితగతిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చని టెన్త్ పాసైన విద్యార్థులు భావిస్తారు. కొన్నేళ్లుగా గ్రామీణ ప్రాంతాలకు నుంచే ఎక్కువమంది మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే ఈ డిప్లమో కోర్సుల వైపు మొగ్గుచూపుతున్నారు. పాలిసెట్ పరీక్ష రాసినపుడు విద్యార్థుల్లో ఉండే ఉత్సాహం, కౌన్సెలింగ్ సమయంలో కనిపించడంలేదు. పాలిసెట్ రాయడం వలన కలిగే ప్రయోజనాలు, డిప్లొమో కోర్సులతో లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై సాంకేతిక విద్యాశాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో ప్రతియేటా సుమారు 90వేల నుంచి లక్షమంది వరకు విద్యార్థులు ఆసక్తితో దరఖాస్తులు సమర్పిస్తున్నారు. అయితే, పాలిసెట్ ఫలితాలు వెల్లడయ్యాక, ఉత్తీర్ణులైన విద్యార్థులను గుర్తించి కౌన్సెలింగ్‌కు రప్పించడం, అడ్మిషన్లు పొందేవరకు వారికి అవగాహన కల్పించడంపై అధికారులు శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సరైన సాంకేతిక సదుపాయాల్లేని కారణంగా పాలిసెట్ ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో మూడింట రెండొంతుల మంది కౌన్సెలింగ్‌కు దూరంగా ఉంటున్నారు. కౌన్సెలింగ్‌కు హాజరైన అభ్యర్థులు సైతం కాలేజీలు/కోర్సులకు ఆప్షన్లు ఇచ్చుకోవడం ఎలాగో తెలియక ఇబ్బందిపడుతున్నారు. వీరికి సాయమందించేందుకు ఏర్పాటు చేసిన కొన్ని హెల్ప్‌లైన్ సెంటర్లు సిబ్బంది కొరతతో హెల్ప్‌లెస్ సెంటర్లుగా మారాయి. దీంతో ప్రతియేటా పాలిటెక్నిక్‌లలో ఉన్న 29వేల సీట్లలో సుమారు 4వేల నుంచి 5వేల డిప్లొమో సీట్లు ఖాళీగానే ఉండిపోతున్నాయి. పాలిసెట్‌కు రిజిస్ట్రేషన్ సమయంలో సాంకేతిక విద్యాశాఖ అధికారులు చూపిస్తున్న చొరవను, కౌన్సెలింగ్ పూర్తయ్యేదాకా కొనసాగిస్తే బాగుండేదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం తొలివిడత కౌన్సెలింగ్ పూర్తయినందున, రెండోవిడత కౌన్సెలింగ్‌కైనా పాలిసెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎక్కువమంది హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, హెల్ప్‌లైన్ సెంటర్లలో మరిన్ని సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

నంబర్ ప్లేట్ లేని బైక్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నంబర్ లేకున్నా,అసంపూర్తిగా ఉన్నఎఫ్ఐఆర్

రెజిమెంటల్‌బజార్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : వాహనాలకు నంబర్ ప్లేట్ లేకున్నా, అసంపూర్తిగా ఉన్న కేసులు నమోదు చేస్తామని గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాములు అన్నారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసినవారు పర్మినెంట్ నంబర్ తీసుకోకుండా టీఆర్ నెంబర్‌తో నడుపుతున్నారని అన్నారు. కొనుగోలు చేసిన నెల రోజుల లోపల లేదా 4 వేల కిలోమీటర్ దాటకుండా వాహనాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రెండు రోజులలో నంబర్ ప్లేట్‌లు సరిగా లేని 16 వాహనాలు స్వాధీనం చేసుకుని యాజమానులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. వాహనాల తనిఖీలలో ఎస్సైలు సతీష్, బను, సిబ్బంది పాల్గొన్నారు.

రాంగ్ రూట్‌లో వెళ్తే జైలే!

- బోయిన్‌పల్లిలో స్పెషల్ డ్రైవ్‌లో పోలీసుల హెచ్చరిక

బోయిన్‌పల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాంగ్ రూట్‌లో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వాహనదారులపై పోలీసులు కేసులు నమోదు చేయడమే కాకుండా ఐపీసీ సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ జైలుశిక్ష, జరిమానా పడేలా చర్యలు తీసుకుంటున్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ వల్ల యాక్సిడెంట్లు పెరిగిపోవడంతో వాటి నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాలు జారీచేసింది. ఈ క్రమంలో మూడు రోజులుగా బోయిన్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగయ్య ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి పంప్‌హౌస్, బాపూజీనగర్, నందమూరినగర్, పుల్లారెడ్డి బంగ్లా, పెట్రోల్ బంక్, హస్మత్‌పేట్ చౌరస్తా, ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూటర్న్‌ల దగ్గర, వన్ వే రూట్లలో వాహనదారులు రూల్స్ ఉల్లంఘిస్తూ రాంగ్ రూట్‌లో వెళ్తుండడంతో ఆయాప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టారు. రూల్స్ ఉల్లంఘిస్తున్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నారు. ఈక్రమంలో పదిరోజుల్లో బోయిన్‌పల్లి పరిధిలో మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపించేవారిపైన సుమారు 270కి పైగా కేసులు నమోదు చేసినట్లు, 150కి పైగా వాహనాలను సీజ్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ నాగయ్య వెల్లడించారు. ముఖ్యంగా బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు ఉన్న బస్సు స్టాప్ వద్ద, పుల్లారెడ్డి బంగ్లా, పెట్రోల్ బంక్ వద్ద, వన్ వేలు ఏర్పాటుచేశారు. అయితే ఇలాంటి ప్రాంతాల్లో వాహనదారులు రూల్స్ పాటించడంలేదు. యూటర్న్ వద్ద రాంగ్ రూట్లలో ప్రయాణిస్తున్నారు. వన్‌వేలపై ఇతర వాహనాలకు ఎదురుగా వెళ్తున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి మూడు నెలల జైలుశిక్ష, జరిమానా పడేలా చూస్తున్నామని ఇన్‌స్పెక్టర్ నాగయ్య తెలిపారు.



రాంగ్ రూట్‌లో వెళ్తూ పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ చేస్తున్న బోయిన్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగయ్య



వాహనాలు, లైసెన్స్ సీజ్

సాధారణంగా వాహనదారులు రాంగ్ రూట్‌లో వెళ్తే ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధిస్తుంటారు. ఇప్పటివరకు కేవలం మోటార్ వెహికల్ (ఎంవి) యాక్ట్ కింద జరిమానా వేసేవారు. కానీ రాంగ్ రూట్ డ్రైవింగ్ ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నది కాబట్టి లా అండ్ ఆర్డర్ పోలీసులు కూడా ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్నారు. గత నెలరోజులుగా ఈ విధానం అమలు చేస్తున్నారు. రాంగ్ రూట్‌లో వెళ్తున్నవారిపై కేసులు నమోదు చేస్తున్నారు బోయిన్‌పల్లి పోలీసులు. ఈ కేసుల్లో మూడు నెలల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. జైలు శిక్షతోపాటు జరిమానా కూడా కట్టాల్సి ఉంటుందంటున్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతా ల్లో సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు బోయిన్‌పల్లి పరిధిలో ఇలాంటివి ఆరు ప్రాంతాలను గుర్తించారు.

క్రిమినల్ కేసులు పెడుతున్నాం ఇన్‌స్పెక్టర్ నాగయ్య

రాంగ్ రూట్ డ్రైవింగ్‌తో ప్రాణనష్టం జరుగుతోంది. ఎంవి యాక్ట్ కింద కేసులు పెట్టినప్పటికీ వాహనదారుల్లో మార్పు రావడంలేదు. అందుకే రూల్స్ పాటించని వాహనదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నాం. ఐపీసీ సెక్షన్ల కింద కేసులు పెట్టి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేస్తున్నాం. ఈ కేసుల్లో జైలు శిక్షతో పాటు ఫైన్ విధిస్తారు.

లారీ ఢీకొని అంబేడ్కర్ విగ్రహ ప్రహరీ ధ్వంసం

- డ్రైవర్‌ను అరెస్ట్ చేయాలని దళిత సంఘం డిమాండ్

తిరుమలగిరి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : రాజీవ్ రహదారిపై అల్వాల్ నుంచి సికింద్రాబాద్‌వైపు అతివేగంగా వస్తున్న గుర్తు తెలియని భారీ వాహనంలో డ్రైవర్ వేగంగా రాష్ట్రపతి నిలయం వైపు మలుపు తిరగడానికి పోయి ప్రహరీ గోడను ఢీకొనడంతో అంబేడ్కర్ విగ్రహం వెనుక భాగంలోని ప్రహరీ గోడ పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఇందుకు కారణమైన వాహన డ్రైవర్‌ను గుర్తించి అరెస్టు చేయడంతో పాటు, కూలిపోయిన ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని జ్ఞానమాల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం తెల్లవారుజామున లోతుకుంట సికింద్రాబాద్ ప్రధాన రాజీవ్ రహదారిపై నుంచి నర్తకి టిఫిన్ సెంటర్, అంబేడ్కర్ విగ్రహం మధ్యలో రాష్ట్రపతి నిలయం వైపున ఉన్న పోలీస్ ట్రాఫిక్ పూర్తిగా ధ్వంసం అయింది. విషయం తెలియడంతో జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యులు అనంత్‌రాజ్, కేడీ.రమేష్, ఆస శ్రీరాములు, పురం కన్నయ్య, పి.శంకర్, కమలా రవి, శ్రావణ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని సందర్శించి బొల్లారం పోలీసులకు, కంటోన్మెంట్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన బొల్లారం సీఐ శ్రీనివాస్, ఎస్సై రామకృష్ణతోపాటు ఇతర సిబ్బందిని పంపించి స్థానికంగా సీసీ కెమెరాల ద్వారా ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్ ఉమాశంకర్ దృష్టికి కమిటీ సభ్యులు తీసుకెళ్లారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని కమిటీ సభ్యులు తెలిపారు. గత 68 వారాలుగా లోతుకుంట అంబేడ్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం జ్ఞానమాల వేస్తున్నారు. కాగా, లోతుకుంట అంబేడ్కర్ విగ్రహం దగ్గర ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను వెంటనే అరెస్టు చేయాలని అణగారిన హక్కుల పోరాట సమితి కన్వీనర్, సీనియర్ దళిత సంఘాల నాయకుడు సీఎల్.యాదగిరి, యాప్రాల్ జ్ఞానమాల నిర్మాణ కమిటీ సభ్యులు దళిత రత్న నర్సింగరావు, కౌకూరు జ్ఞానమాల కమిటీ సభ్యుడు దళిత రత్న, పోతురాజు శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు.



కూలిపోయిన ప్రహరీ గోడ

ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి

- తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్య
- 159 మంది చిన్నారులు బడికి దూరం

అడ్డగుట్ట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యా వ్యవస్థపై ప్రభుత్వం ప్రణాళికా చర్యలు చేపట్టాలని తెలంగాణ తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బుధవారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్‌రాం కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ ఎంవీ ఫౌండేషన్, తల్లుల సంఘం ప్రతినిధుల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారేడుపల్లి మండలంలో బడిబాట కార్యక్రమం కొనసాగినప్పటికీ ఇంకా మండలంలో 159 మంది పిల్లలు బడికి దూరంగా ఉన్నారన్నారు. బడికి దూరంగా ఉన్న డ్రాప్ ఔట్ పిల్లల్ని మళ్లీ బడికి పంపే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నియామకంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి, వారిని కోటీశ్వరులను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చట్టబద్ధత కలిగిన పిల్లల తల్లిదండ్రులను స్కూల్ కమిటీ చైర్మన్‌గా నియమించాలని డిమాండు చేశారు. ఇప్పటివరకు కూడా పలు ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ యూనిఫాంకి రూ.50లు ఇవ్వలేదన్నారు. కమిటీ చైర్మన్‌లపై భారం మోపి ప్రభుత్వ బాధ్యతను తగ్గించుకోవడమేనన్నారు. విద్యా వ్యవస్థ దేశంలోనే 35వ స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ బడుల్లో బాగుపడాలంటే మౌలిక వసతులు, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలంటే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.వీ.ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎవీఎం. స్వామి, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీనారాయణ, తల్లుల సంఘం మండల కన్వీనర్లు జమున, సీఆర్పీ జిల్లా కో-కన్వీనర్ రమాదేవి, పుష్ప, స్వరూప, విజయ, షీలా, శశికళ, ఎం.వీ. ఫౌండేషన్ ఆర్గనైజర్లు సువర్ణ, భాగ్య, రెమీడియల్ సెంటర్ టీచర్లు సుమలత, లావణ్య, సౌజన్యలు పాల్గొన్నారు.



తల్లుల సంఘం సమావేశంలో మాట్లాడుతున్న తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్య

లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్, జూన్ 26(ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం అందజేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ ఎస్పీ రోడ్డులోని సికింద్రాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి కింద 122, షాదీ ముబారక్ కింద 37 మందికి, మెత్తం 159 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేయాలనే సదుద్దేశంతోనే తెలంగాణ ప్రభుత్వం పేదింటి ఆడపుచుల పెళ్లి కోసం ఆయా కుటుంబాలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి అండగా నిలవాలనే ఆలోచనతో నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద లక్ష 116లు చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేస్తూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చీర సుచిత్ర, టి.మహేశ్వరి, కుర్మ హేమలత, కొంతం దీపిక, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండునాయక్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, కొశికె కిషోర్, లక్ష్మీపతి, ప్రైమ్ కుమార్, మహేష్ యాదవ్, ఆకుల హరిలతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మూడేళ్ల పాప అదృశ్యం

రెజిమెంటల్‌బజార్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మూడేళ్ల చిన్నారి భిక్షాటనకు వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లి మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మహారాష్ట్రకు చెందిన నంద ఉత్తమ్ పవార్ భర్త మృతి చెందడంతో నలుగురు పిల్లలను తీసుకుని నాలుగు రోజుల క్రితం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేరుకుంది. రోజూ స్టేషన్ పరిసర ప్రాంతాలలో యాచించి, తిరిగి వచ్చి రైల్వేస్టేషన్ ఫుట్‌పాత్‌పై నిద్రిస్తుంటారు. బుధవారం రోజుమాదిరిగానే ముగ్గురు పిల్లలను భిక్షాటనకు పంపిన తల్లి ఇంకో పాప చిన్న వయసు కావడంతో తన దగ్గర ఉంచుకుంది. 31 బస్టాప్ వద్ద నుంచి భిక్షాటనకు వెళ్లిన ముగ్గురిలో ఇద్దరు తిరిగి రాగా, మూడు సంవత్సరాల వయస్సు గల దుర్గ రాకపోవడంతో తల్లి మార్కెట్ పోలీసులను ఆశ్రయించింది. ఎస్సై మమత మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



దుర్గ

రోడ్డు విస్తరణ పనులపై పునరాలోచించండి

- ప్రొటెక్ట్ రాజీవ్ రహదారి ప్రాపర్టీస్ అధ్యక్షుడు ఉపలాంచ అమర్నాథ్

మారేడుపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ రహదారి రోడ్డు వెడల్పు విస్తరణ పనులపై మరోసారి ఆలోచించాలని ప్రొటెక్ట్ రాజీవ్ రహదారి ప్రాపర్టీస్ అధ్యక్షుడు ఉపలాంచ అమర్నాథ్ రాష్ట్ర మంత్రులను కలిసి వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వాసవినగర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జింఖానా మైదానం నుంచి కార్ఖానా మీదుగా తిరుమలగిరి వెళ్ళే రహదారిలో వందల మంది పలు వ్యాపారాలు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించడం జరుగుతుందని అమర్నాథ్ తెలిపారు. నగరంలో ఎక్కడా లేనివిధంగా 200ఫీట్ల రోడ్డు వెడల్పు చేసేందుకు అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయంతో తామంతా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. రేడియస్ రోడ్డులో భాగంగా సెక్రెటేరియట్ నుంచి జింఖానా మైదానం వరకు 80ఫీట్ల రోడ్డు ఉందని, తూముకుంట నుంచి 100 ఫీట్ల రోడ్డు ఉందని, ఇదే రోడ్డు మార్గంలో ఉన్న జింఖానా నుంచి కార్ఖానా తిరుమలగిరి తూముకుంట వరకు 200ఫీట్ల వెడల్పు చేయడం వల్ల చాలా నష్టపోవాల్సి వస్తుందనివారు ఆవేదన వ్యక్తం చేశారు. అమర్నాథ్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కే.వెంకటేశం, తేలుకుంట సతీష్‌కుమార్‌గుప్తా, ప్రవీణ్‌రావు పాల్గొన్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఉపలాంచ అమర్నాథ్, తేలుకుంట సతీష్ గుప్తా



అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినంను పురస్కరించుకుని అప్సా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బుధవారం లాలాపేట్‌లోని ప్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియం నుంచి డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ప్లకార్డులు పట్టుకుని అవగాహనా ర్యాలీని నిర్వహించారు. అప్సా సంస్థ ప్రతినిధులు బస్వరాజ్ మంజుల, యాంటీ నార్కొటిక్స్ డ్రగ్ ఎలిమినేషన్ కమిటీ సభ్యులు శ్రీలత, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

- తార్నాక, ఆంధ్రజ్యోతి

ఎమ్మెల్యే సత్యం కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

మచ్చబొల్లారం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబాన్ని అల్వాల్ సర్కిల్ పంచశీలకాలనీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పరామర్శించారు. ఎమ్మెల్యేకు ఆయన పిల్లలకు ధైర్యం చెప్పారు. ఇటీవల ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. చిన్న వయసులో కుటుంబానికి తీరని లోటు జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. కేటీఆర్ వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివేకానంద్, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, అల్వాల్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పిల్లలను ఓదార్చుతున్న కేటీఆర్

నగరానికి విదేశీ మీడియా ప్రతినిధుల రాక

- పర్యాటక కేంద్రాల సందర్శన

హైదరాబాద్/మాదాపూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పలు ప్రఖ్యాత పర్యాటక కేంద్రాలను సందర్శించేందుకు హైదరాబాద్‌కు చేరుకున్న విదేశీ మీడియా ప్రతినిధులకు శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సమాచార-పౌరసంబంధాల శాఖ, ప్రొటోకాల్ విభాగం అధికారులు ఘన స్వాగతం పలికారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన విదేశీ దౌత్యవ్యవహారాల విభాగం అధికారుల పర్యవేక్షణలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ప్రఖ్యాత పర్యాటక కేంద్రాలను విదేశీ మీడియా ప్రతినిధులు సందర్శించనున్నారు. నాలుగు రోజుల తెలంగాణ పర్యటనలో భాగంగా బుధవారం గోల్కొండ కోటను సందర్శించారు. ఆషాడ బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు గోల్కొండ కోట జగదాంబిక ఆలయానికి వెళ్లిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విదేశీ మీడియా ప్రతినిధులకు స్వాగతం పలికారు. గోల్కొండ కోట చరిత్ర, కుతీకుతుబ్‌షాల పాలన, అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతియేటా ఆషాడమాసంలో నిర్వహించే బోనాల వేడుకల ప్రాశస్త్యాన్ని వారికి వివరించారు. అనంతరం విదేశీ మీడియా ప్రతినిధుల బృందం శిల్పారామంను సందర్శించింది. అక్కడ తెలంగాణ హస్త కళాకారుల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా రితిక, తనిష్కలు ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన ఆకట్టుకుంది.



గోల్కొండకోటలో విదేశీ మీడియా ప్రతినిధులతో మంత్రి కొండా సురేఖ

ఇంగ్లిష్ చానెల్‌ను ఈదిన తొలి తెలుగు మహిళ

- గంధం క్వీణి విక్టోరియా రికార్డు

బర్కత్‌పుర, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గంధం క్వీణివిక్టోరియా ప్రపంచమంతా స్విమ్ ఎవరెస్ట్‌గా పిలుచుకునే ఇంగ్లిష్ చానెల్‌ను 44 ఏళ్ల వయస్సులో ఈదిన తొలి తెలుగు మహిళగా రికార్డు నెలకొల్పారు. ఈనెల 24న బ్రిటీష్ కాలమానం ప్రకారం రాత్రి 10 గంటల 46 నిమిషాలకు ఇంగ్లండ్‌లోని డోవర్ కోస్ట్ నుంచి రిలే స్విమ్మింగ్ ప్రారంభించి 25న సాయంత్రం 4 గంటల 16 నిమిషాలకు ఫ్రాన్స్ దేశంలోని ఫ్రెంచి కోస్ట్‌కు చేరుకుంది. ఇంగ్లండ్, ఫ్రాన్స్ దేశాల మధ్య ఉన్న ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రాన్ని ఇంగ్లిష్ చానెల్‌గా పిలుస్తారు. ఈ రెండు దేశాల మధ్య దూరం 36 కిలోమీటర్లు. రాత్రి వేళల్లో అలల తాకిడి అధికంగా ఉండడం వల్ల 71 కిలోమీటర్ల మేర క్రాస్ స్విమ్మింగ్ చేసి 16 గంటల 50 నిమిషాలలో ఇంగ్లిష్ చానెల్‌ను ఒక వైపు ఈదడం జరిగిందని గంధం క్వీణివిక్టోరియా తెలిపారు. 8 మంది బృందంతో కలిసి ఇంగ్లండ్‌కు వెళ్లానని చెప్పారు. బ్లూడాల్ఫింగ్ స్విమ్మింగ్ క్లబ్‌లో కోచ్‌లు దినేష్ రాజోరియా, రాధికమండవ వద్ద శిక్షణ పొందిన ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన విక్టోరియా బర్కత్‌పురలో ఉంటున్నారు. తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.చంద్రశేఖర్‌రెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు సతీష్ మట్ట బుధవారం విక్టోరియాను అభినందించారు.



గంధం క్వీణి విక్టోరియా (సర్కిల్‌లో)

కేడర్ ప్రాసిక్యూటర్ల ప్రమోషన్లపై అసత్య ప్రచారం

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కేడర్ ప్రాసిక్యూటర్ల ప్రమోషన్‌లతో న్యాయవాదులకు అన్యాయం జరుగుతోందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ (కేడర్) అసోసియేషన్ ఖండించింది. రాష్ట్రంలోని 220 సెషన్ కోర్టుల్లో న్యాయవాదుల నుంచి టెన్యూర్ పీపీలుగా ఎన్నుకోబడిన 108 మంది వివిధ కోర్టుల్లో పనిచేస్తుండగా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా ఉద్యోగం పొంది ప్రమోషన్‌ల ద్వారా సెషన్ కోర్టుల్లో పీపీలుగా పనిచేస్తున్న వారు 42 మంది ఉన్నారని, కొంతమంది పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేడర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శైలజ. జనరల్ సెక్రటరీ కె.నరేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ అయిన ఏపీపీ పోస్టుల్లో యువ న్యాయవాదులకు అవకాశాలు వస్తాయని వారు తెలిపారు.

9న అయోధ్య, కాశీ సహా ఐదు పుణ్యక్షేత్రాలకు రైలు

హైదరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల నుంచి అయోధ్య కాశీ సహా ఐదు పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు ఐఆర్‌సీటీసీ తొమ్మిది రోజుల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. జూలై 9న సికింద్రాబాద్ స్టేషన్ నుంచి భారత్‌గౌరవ్ టూరిస్ట్ అయోధ్య-కాశీ పుణ్యక్షేత్ర యాత్ర రైలు బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. గయ, వారణాసి, సారనాథ్, అయోధ్య, ప్రయాగరాజ్‌లను సందర్శించే పర్యాటకుల కోసం ప్రత్యేక ప్యాకేజీ రూపొందించినట్టు వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9281495843, 9281495845లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ ప్రతినిధులు తెలిపారు.


నిమ్స్‌లో పూర్తిస్థాయి చికిత్సలు అందిస్తున్నాం : బీరప్ప

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో దుప్పట్ల కొరత కారణంగా గ్రామాల నుంచి వచ్చిన వారిని చేర్చుకోవడం లేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న కథనం పూర్తిగా అవాస్తమని నిమ్స్ డైరెక్టర్ ప్రొ.బీరప్ప బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అత్యవసర సేవల విభాగం, ఔట్‌పేషంట్ల విభాగంలో రోగులను చేర్చుకుంటూ పూర్తిస్థాయిలో చికిత్సలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అన్ని విభాగాల అడ్మిషన్ జాబితాను విడుదల చేశారు.

ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి

- ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్
- రెండు కార్లు, 280 కిలోల సరుకు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ముగ్గురు సభ్యులను ఎల్బీనగర్ ఎస్ఓటీ, చౌటుప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర షోలాపూర్ బ్రహ్మపురి గ్రామానికి చెందిన బోంస్లే ఆబా మచ్చీంద్ర అలియాస్ అబా (29), షోలాపూర్ సౌత్‌కు చెందిన అవినాష్ శివాజీ రాథోడ్(19), షోలాపూర్ సౌత్ పాషానగర్‌కు చెందిన సిద్ధరామేశ్వర్ పూజారి అలియాస్ సిద్దూ(27) స్నేహితులు. 10వ తరగతి వరకు చదువుకుని డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వీరికి షోలాపూర్‌కు చెందిన గంజాయి విక్రేత అజయ్ రాథోడ్‌తో పరిచయం ఏర్పడింది. అజయ్ డబ్బు, వాహనాలు సమకూర్చితే ఈ ముగ్గురు ఒడిశా అలూరి కోటకు చెందిన తేజ నుంచి గంజాయి కొనుగోలు చేసి షోలాపూర్‌కు తీసుకొచ్చి అధిక ధరకు విక్రయిస్తున్నారు. గంజాయి కొనుగోలు చేసేందుకు అజయ్ రాథోడ్ డబ్బులు, కార్లు (స్విఫ్ట్ డిజైర్, ఇన్నోవా) సమకూర్చాడు. రెండు కార్లలో ఒడిశా వెళ్లిన ముగ్గురు నిందితులు 280 కిలోల గంజాయిని తీసుకొని విజయవాడ, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా షోలాపూర్ వెళ్తున్నారు. వీరి దందాపై పక్కా సమాచారమందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ, చౌటుప్పల్ పోలీసులు పంతంగి టోల్‌గేట్ వద్ద కార్లను తనిఖీ చేశారు. రెండు కార్లు, 280 కిలోల గంజాయి, మూడు మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి